# ప్రగతి నిరోధకులకు గుణపాఠం చెప్పాలి



నల్లగొండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం

నల్లగొండ, నవంబర్ 1: ప్రగతి నిరోధకులకు ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నల్గొండ 13,14,22 వార్డుల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఐటీ మంత్రిగా ఉన్న కోమటి రెడ్డి నల్లగొండకు ఐటీ హబ్ ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే నల్లగొండకు ఐటీ హబ్, మెడికల్ కళాశాల, బత్తాయి, ఇంటిగ్రేటెడ్ లాంటి మార్కెట్లు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సాగు, తాగు నీటి కోసం ఎంతో గోస పడాల్సి వచ్చిందని, అసలు ఆనాడు రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ లాంటివి అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి ఆరంభం మాత్రమే అని తెలిపారు.

అభివృద్ధికి కేరాఫ్ అంటే బీఆర్ఎస్సే అని ఎవరెళ్లి పోయినా నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉంటారని అన్నారు. 20 ఏండ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి నల్లగొండకు ఐటీ హబ్, బత్తాయి మార్కెట్, మెడికల్ కళాశాల తెస్తానని ఎందుకు తీసుకోని రాలేదని కోమ టిరెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, కౌన్సిలర్లు ఊట్కూరి వెంకట్ రెడ్డి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, సందినేని జనార్దన్ రావు, లతీఫ్, శంషుద్దీన్, నూరుద్దీన్, బీపంగి యాదయ్య, కిరణ్ పాల్గొన్నారు.



కనగల్ మండలం జీయడవెల్లిలో గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరీం పాషా, కటికం సత్తయ్యగౌడ్

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తిప్పర్తి : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని సిలార్‌మియాగూడెంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మా ట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీడిపెల్లి వెంకట్‌రెడ్డి, లొడంగి గోవర్దన్, యర్రమాద నరేందర్‌రెడ్డి, కట్టసూర్యప్రకాశ్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, నాగేశ్వర్‌రావు, కొమ్ముగిరి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

నల్లగొండ సిటీ : బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్, ఎంపీపీ కరీం పాషా కోరారు. కనగల్ మం డలం జీయడవెల్లిలో గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామశాఖ కమిటీల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, సింగిల్‌విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య పాల్గొన్నారు.



తిప్పర్తి: సిలార్‌మియాగూడెం సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి, పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్



ముషంపల్లి సమావేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు

నల్లగొండ రూరల్, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌ను గెలుపిస్తాయని నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలతో పాటు, గ్రామ కమిటీలతో మండలంలోని సర్పంచ్‌లతో నిర్వహించిన సమన్వయ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని గ్రామాల అభివృద్ధికి రూ. కోటి ఖర్చు చేసినట్లు తెలిపారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పలువురు అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు.

నేడు నల్లగొండలో కోమటిరెడ్డిని నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. సమావేశంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మన్నె కృష్ణార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి, బడుపుల శంకర్, తవిట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30వరకు ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్లగొండ, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం 1951సెక్షన్ 126ఏ సబ్ సెక్షన్ 1 ప్రకారం ఈ నెల 7 ఉదయం 7 గంటల నుంచి నవంబర్ 30 సాయంత్రం 6.30 గంటల వరకు నిషే ధం విధించామన్నారు. ఈ నేపథ్యంలో ఎవరైనా వ్యక్తులు, పార్టీలు గానీ ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించడం, ఫలితాల వివరాలు వెల్లడించడం, పత్రికల్లో పబ్లిష్, టీవీలో టెలికాస్ట్ చేయడం లాం టివి చేపట్టవద్దని అన్నారు. ఈ ఉత్తర్వులను ఎవరూ ఉల్లంఘించినా ఎలక్టోరల్ చట్టం ప్రకారం రెండేండ్ల జైలు శిక్ష , జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఓటమి రేపటి విజయానికి నాంది

- ఎంజీయూ ఓఎస్‌డీ రవి



ప్రారంభ కార్యక్రమంలో ఓఎస్‌డీ రవి, క్రీడాకారులు

రామగిరి, నవంబర్ 1: క్రీడల్లో నేటి ఓటమే రేపటి విజయానికి నాంది అని ఎంజీయూ ఓఎస్‌డీ ప్రొఫెసర్ అల్వాల రవి అన్నారు. బుధవారం ఎంజీయూలో నిర్వహించిన బాస్కెట్ బాల్ పోటీలను ఆయన ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా నుంచి పురుషుల, మహిళల టీమ్స్ హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అల్వాల రవి మాట్లాడుతూ ఎంజీయూలోని నిర్వహించే క్రీడల్లో ప్రతిభ చూపి సౌత్‌జోన్, జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో ఎంజీయూ ఖ్యాతి చాటాలని కోరా రు. అనంతరం ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 13 నుంచి 18వరకు యూనివర్సిటీ ఆఫ్ కేరళలో జరిగే పోటీలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా, తెలంగాణ బాస్కెట్ బాల్ ఎంపికల కమిటీ సభ్యులు ఎన్‌డీ శ్రీనివాస్, బీఎస్ అవినాష్, యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వివిధ కళాశాలల పీడీలు పాల్గొన్నారు.

# 20 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడేం చేస్తావ్

నల్లగొండ, నవంబర్ 1: 20 ఏండ్లు నల్లగొండ ఎమ్మెల్యేగా ఉండి ఏం అభివృద్ధి చేసినవో ఇక్కడి ప్రజలకు తెలువదా.. గత ఎన్నికల్లో ఓడిస్తే భువనగిరి పారిపోయి టూరిస్టుగా నల్లగొండకు వచ్చిన ఇక్కడి ప్రజలు నిన్ను ఆదరిస్తారని అనుకుంటున్నావా అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అని బీఆర్ఎస్ నేతలు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.నల్లగొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇక్కడ ఐదేండ్లలో కంచర్ల భూపాల్ రెడ్డి ఎంత అభివృద్ధి చేసిండో జనానికి తెలుసు.. అది మరిచి నలుగురు కాంట్రాక్టర్లకు డబ్బులిచ్చి కొన్నంత మాత్రాన గెలవవని, ఎస్సీ, బీసీలను బానిసల్లా చూసే నీకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ నాలుగేండ్లు పారిపోయి ఇప్పుడొచ్చి నలుగురు కాంట్రాక్టర్లను కొన్నంత మాత్రన ఎలా గెలుస్తావని, నిత్యం జనం మధ్యన ఉండే భూపాల్ రెడ్డికే కాదని, నీకు ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని అన్నారు. నల్లగొండ నుంచి భువనగిరికి పోయి ఇవ్వాళ నల్లగొండలో మళ్లీ పోటీ చేస్తానని వచ్చి డబ్బులు పెట్టి కొంటూ లీడర్లను తాగుబోతులను చేస్తూ ఓట్లు కొందామంటే ప్రజలు వినే పరిస్థితిలో లేరని, నీ లాంటి టూరిస్టులకు సరైన బుద్ధి చెబుతారన్నారు. నాయకులు వారి అభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నారని, ప్రజలు ఇది గమనించి నల్లగొండ ఎలా అభివృద్ధి అవుతుందో చూసి ఆగం ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో ఓడిపోయి నాలుగేండ్లు ఎక్కడో ఉండి ఇవ్వాళ నలుగురు నాయకులకు డబ్బులిచ్చి కొంటే గెలిచే పరిస్థితి లేదని రూ.1,400 కోట్లతో చేస్తున్న అభివృద్ధి ప్రజలకు తెలుసని అన్నారు. ఏ రాత్రి, ఏ పగలు వస్తావో తెల్వని నిన్ను ప్రజలు నమ్మరన్నారు. నిత్యం జనం మధ్య ఉండే భూపాల్ రెడ్డికే ప్రజల మద్దతు ఉంటుందని అన్నారు. స్థానిక నాయకులు కొందరు ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉండి అధి కారం అనుభవించి ఇప్పుడు పార్టీ మారడం సరికాదని, వారికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఆలోచించి మరోసారి అవకాశం ఇస్తే దీన్ని పూర్తి చేస్తానని తెలిపారు. 20ఏండ్లలో చేయని అభివృద్ధి కోమటిరెడ్డి ఇవ్వాళ చేస్తానని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నల్లగొండ పట్టణ అభివృద్ధికే రూ.1400కోట్లు వెచ్చించానని, మరో రెండేండ్లలో ఈ పట్టణం సుందర నగరంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. నా దగ్గర అన్ని పనులు చేయించుకొని ఇవ్వాళ నోట్ల కట్టల కోసం పార్టీ మారిన వారి మాటలు నమ్మకుండా నేను చేస్తున్న అభివృద్ధిని చూసి అండగా ఉండాలని కోరారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా తాను కార్యకర్తలకు అండగా ఉన్నానని అన్నారు.

విద్యా వ్యవస్థను పటిష్టం చేసింది బీఆర్ఎస్ సర్కారే

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసింది బీఆర్ఎస్ సర్కారే అనిమాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. రాష్ట్రంలో నాడు 275 గురుకులాలు ఉంటే నేడు 1071కి పెంచి ప్రతి విద్యార్థికి సర్కార్ రూ.1.25లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ నియోజక వర్గం ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చెందినది అని, ఇదే కొనసాగాలంటే భూపాల్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి కొనసాగాలంటే భూపాల్ రెడ్డిని గెలిపించాలి

నల్లగొండ అభివృద్ధి నేడు 1400 కోట్లతో జరుగుతుందని, ఇదే అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి కోరారు. గతంలో నల్లగొండలో కనీస సౌకర్యాలు కూడా లేక పోవడంతో ఎంతో మంది హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లారన్నారు. బీఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత నల్లగొండలో సాగు, తాగు నీరు, ఐటీ హబ్, మెడికల్ కళాశాలతో పాటు పట్టణం అందంగా రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు.

## కోమటిరెడ్డిని చిత్తుగా ఓడించాలి

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎస్సీ, బీసీలంటే బానిసల్లాగా కనుబడుతారు అలాంటి వ్యక్తిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కంచర్ల భూపాల్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెరుకు సుధాకర్ అన్నారు. జిల్లాలో ఎస్సీ, బీసీలకు కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇవ్వాలంటే వారు కోమటిరెడ్డి బానిసలు కావాలన్నారు. నల్లగొండలో నన్ను స్టేజీ కూడా ఎక్కనివ్వని అహంకారి కోమటిరెడ్డి అని పుల్లెంల వెంకట్ నారాయణ, సుంకరి మల్లేష్ గౌడ్‌ను ఏ విధంగా ఆడుకున్నావో ప్రజలకు తెలుసు అన్నారు.మీ అహంకారానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, ఫరీదుద్దిన్, కటికం సత్తయ్య గౌడ్, మాలె శరణ్యారెడ్డి, బక్క పిచ్చయ్య, బొర్ర సుధాకర్, మైనం శ్రీను పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్యం వీడాలి

- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ రమణాచారి

నీలగిరి, నవంబర్ 1 : నీటి సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్యం వీడాలని, లేకుంటే చర్యలు తప్పవని నల్లగొండ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి హెచ్చరించారు. బుధవారం పానగల్ రోడ్‌లోన్న ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అవసరానికి మించి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. రూరల్‌కు సంబంధించి 16 ఎంఎల్‌డీ, నల్లగొండ మున్సిపాలిటికి 16 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మోటార్లు నిరంతరం నడుస్తున్నాయని, కావాల్సిన జనరేటర్‌ను అందుబాటులో ఉంచామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, ఏఈ దిలీప్‌భార్గవ్, పిట్టర్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం

శాలిగౌరారం, నవంబర్ 1 : మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన శ్రీరామదాసు అనంతాచారి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణీశ్రీకాంత్‌రాజ్ అనంతాచారి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రూ.5 వేలు అందజేశారు. మృతుడి కుమారున్ని 10 వతరగతి వరకు తానే చదివిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తాడోజు ఆచారి, మండలాధ్యక్షుడు గుండా దుర్గయ్య, వెంకటాచారి, లింగస్వామి, నరేశ్, కడారి అంజయ్య, శంకరాచారి, చంద్రయ్య, రాజు, ధనుంజయ్య పాల్గొన్నారు.